# 19-A

# సంగ్రహణాత్మక మదింపు - 1 (2017 - 18)

## సాంఘికశాస్త్రం - తెలుగు మీడియం

### పార్టు - ఎ & బి

తరగతి: 8 (గరిష్ఠ మార్కులు: 80) సమయం: 2.45 గం॥

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో (పార్ట్ ఎ , బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ - ఎ తో పాటు పార్ట్ - బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 3.00 గం. సమయం ఉంటుంది.
4. పార్ట్-ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్-బిలో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్నపత్రంలోనే రాయాలి.
5. పార్టు - ఎ లో మూడు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానం రాయాలి.
7. సమాధానం స్పష్టంగా రాయాలి.
8. సెక్షన్ - 3 లో అంతర్గత ఎంపిక ఉంటుంది.

మార్కులు : 60 పార్ట్ - ఎ సమయం: 2.30గం॥

### సెక్షన్ - I

సూచనలు : 1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.
2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు. 4×2 = 8 మా ॥

1. "శాంతమ్మ" ఒక వ్యవసాయ ఆధారిత పరిశ్రమ నిర్మించాలనుకున్నది. ఇందుకు ఆమె ఏ ఏ విషయ నిర్దేశిత పటాలను పరిశీలించవలసి ఉంటుంది?
2. ఉష్ణోగ్రతను ప్రభావితం చేసే ఏవైనా రెండు కారకాలను పేర్కొనండి?
3. ప్రజలు తమ నిరసనను శాంతియుతంగా తెలియజేయుటకు అనువైన రెండు పద్ధతులు తెల్పండి?
4. నేడు ప్రభుత్వం విధిస్తున్న ఏవైనా రెండు పన్నులను రాయండి?

### సెక్షన్ - II

సూచనలు : 1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.
2. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు. 5×4 = 20మా ॥

5. భారత జాతీయోద్యమంలో క్విట్ ఇండియా ఉద్యమ ప్రాముఖ్యత ఏమిటి?

www.ultra4all.com

6.

| భూమధ్యరేఖ (0 డిగ్రీలు) వద్ద 100 యూనిట్ల సూర్యపుటం చేరినట్లయితే | | |
|---|---|---|
| $45^0$ వద్ద | (ఉత్తర జపాన్) | 75 యూనిట్లు అందుతుంది |
| $66\ ½^0$ వద్ద | (ధృవ మండలం) | 50 యూనిట్లు అందుతుంది |
| $90^0$ వద్ద | (ఉత్తర, దక్షిణ ధృవాలు) | 40 యూనిట్లు అందుతుంది |


పై సమాచారం ఆధారంగా దిగువ ప్రశ్నలకు జవాబులివ్వండి.

ఎ) తక్కువ సూర్యపుటం అందే ప్రదేశం ఏది?

బి) ధృవమండలం, భూమధ్యరేఖ కన్నా తక్కువగా సూర్యపుటాన్ని పొందడానికి కారణం ఏమిటి?

7. నేటి కాలంలో పటాలను ఏ ఏ విధాలుగా ఉపయోగిస్తున్నారో వివరించండి.

8. కింది పటాన్ని పరిశీలించి దిగువ ప్రశ్నలకు జవాబులివ్వండి.




ఎ) ఆంధ్రప్రదేశ్‌లో ప్రవహించే నదులు ఏ దిక్కుకు ప్రవహిస్తున్నాయి?

బి) విజయవాడ ఏనది ఒడ్డున వుంది?

9. బ్రిటీష్ కాలంలో రైతులు, కౌలుదార్లు ఎటువంటి ఇబ్బందులను ఎదుర్కొన్నారు?

## సెక్షన్ - III

సూచనలు: 1. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు 8 మార్కులు. 4×8 = 32 మా ॥

10. భూభ్రమణం, భూపరిభ్రమణం అనగానేమి? వాటి ఫలితాలను వివరించండి.

(లేదా)

జాతీయోద్యమంలో గాంధీజీ కృషిని వివరించండి.

11. బయట వాళ్ళు రావడం వల్ల ఎస్కిమోలకు నిరోధకశక్తి లేదా సహజ నివారణ లేని కొత్త రోగాలు వచ్చాయి. మరొకవైపున బయట నుంచి వచ్చిన వాళ్ళ వల్ల కొంతకాలంపాటు సంపద, విద్య, ఉపాధి సమకూరాయి. ఎస్కిమోలు, బయటవాళ్ళ మధ్య సంబంధాన్ని "వృద్ధి-పతనం" అంటారు బయట వాళ్ళతో సంబంధాలు ఎస్కిమోల జీవితాలను మెరుగుపరచాయా? పాడుచేశాయా? మీ అభిప్రాయాన్ని వివరించండి.

(లేదా)

"నేడు మనందరం స్వాతంత్ర్య ఫలాలను అనుభవిస్తున్నాం. దీని వెనుక ఎందరో మహానుభావుల త్యాగాలున్నాయి." – దీనితో మీరు ఏకీభవిస్తారా? వివరించండి.

12. కింద ఇవ్వబడిన సమాచారం ఆధారంగా దిగువ ప్రశ్నలకు జవాబులు రాయండి.

**అనంతపురం - నెలవారీ సగటు ఉష్ణోగ్రతలు**

| నెల | గరిష్ఠ °C | కనిష్ఠ °C |
|---|---|---|
| జనవరి | 30 | 17 |
| ఫిబ్రవరి | 33 | 19 |
| మార్చి | 37 | 22 |
| ఏప్రిల్ | 39 | 26 |
| మే | 39 | 26 |
| జూన్ | 35 | 25 |
| జులై | 33 | 24 |
| ఆగష్టు | 33 | 24 |
| సెప్టెంబరు | 33 | 23 |
| అక్టోబరు | 32 | 23 |
| నవంబరు | 30 | 20 |
| డిసెంబరు | 29 | 18 |

ఎ) బాగా వేడిగా వుండే మూడు నెలలు ఏవి?

బి) జనవరి నెలలో గరిష్ఠ ఉష్ణోగ్రత ఎంత ఉంటుంది?

సి) ఏప్రిల్ నెలలో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతల మధ్య తేడా ఎంత?

డి) అనంతపురంలో చలికాలంలో బాగా చలిగానూ, వేసవిలో బాగా వేడిగానూ వుండటానికి గల కారణం ఏమిటి?

(లేదా)

**క్రింద ఇవ్వబడిన సమాచారం ఆధారంగా దిగువ ప్రశ్నలకు జవాబులు రాయండి.**

| సంవత్సరం | జాతీయోద్యమంలోని సంఘటనలు |
|---|---|
| 1857 | మొదటి సిపాయిల తిరుగుబాటు |
| 1885 | భారత జాతీయ కాంగ్రెస్ స్థాపన |
| 1885 – 1905 | మితవాద దశ |
| 1905 | బెంగాల్ విభజన, వందేమాతర ఉద్యమం |
| 1905 – 1920 | అతివాద దశ |
| 1915 | తిలక్, అనిబిసెంట్ గార్లచే హోంరూల్ ఉద్యమ ప్రారంభం |
| 1914 – 1919 | మొదటి ప్రపంచయుద్ధం |

ఎ) హోమ్‌రూల్ ఉద్యమాన్ని ఎవరు ప్రారంభించారు?

బి) ఏ ఉద్యమంతో అతివాద దశ ప్రారంభమయ్యింది?

సి) మొదటి ప్రపంచయుద్ధం ప్రారంభమయిన సంవత్సరం ఏది?

డి) ఇద్దరు అతివాద నాయకుల పేర్లు రాయండి.

13. మీకిచ్చిన భారతదేశపటంలో కింది వానిని గుర్తించండి.

ఎ) ప్రపంచంలోనే ఎత్తైన పర్వత శిఖరం

బి) భారతదేశ రాజధాని

సి) ప్రకాశ్ బ్యారేజి నిర్మించబడిన నది.

డి) పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రాజధాని

(లేదా)

ఎ) ముంబాయి  బి) గోదావరి నది  సి) హైదరాబాద్  డి) చెన్నై

Regd.No. ____ **19-B** Marks: ____

# సంగ్రహణాత్మక మదింపు - 1 (2017 - 18)

## సాంఘికశాస్త్రం

## పార్టు - బి

తరగతి: 8 (గరిష్ఠ మార్కులు: 20)

| విద్యా ప్రమాణం | AS 1 32M | | | | | AS 2 8M | AS 3 12M | | AS 4 8M | | | AS 5 12M | | AS 6 8M | | | మొత్తం | గ్రేడ్ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్న సంఖ్య | 1 | 2 | 5 | 10 | 14-29 | 11 | 6 | 12 | 4 | 7 | 30-31 | 8 | 13 | 3 | 9 | 32-33 | 80 | |
| పొందిన మార్కులు | | | | | | | | | | | | | | | | | | |
| మొత్తము | | | | | | | | | | | | | | | | | | |

విద్యార్థి పేరు : .................................................... క్రమ సంఖ్య : ..............................

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.
3. ప్రతి ప్రశ్నకు 1 మార్కు **20 × 1 = 20**

14. బైబిల్ ప్రకారం గీసిన ప్రపంచ నమూనాలో లేని ఖండం ( )

ఎ) ఆసియా బి) యూరోప్ సి) అమెరికా డి) ఆఫ్రికా

15. డచ్‌దేశ పటాల తయారీదారుల పితామహుడు ( )

ఎ) వాస్కోడిగామా బి) కొలంబస్ సి) టాలమి డి) మెర్కేటర్

16. కింది వాటిలో సరైనవి ( )

1) ఎత్తుకు పోయే కొలది ఉష్ణోగ్రత తగ్గుతుంది

2) సముద్ర తీరాన ఉండే ప్రాంతాల్లో సాధారణంగా సంవత్సరమంతా శీతోష్ణస్థితి ఒకే విధంగా ఉంటుంది.

ఎ) 1 మాత్రమే సరైనది బి) 1 మరియు 2 సరైనవే

సి) 2 మాత్రమే సరైనది బి) 1 మరియు 2 సరైనవి కావు

17. ఈ కింది వానిలో అత్యంత చల్లగా ఉండే ప్రదేశం. ( )

ఎ) ఢిల్లీ బి) సిమ్లా సి) జైపూర్ డి) చెన్నై

18. భారతదేశంలో చలికాలం ఉన్నప్పుడు కింది ఏదేశంలో వేసవికాలం ఉంటుంది. ( )

ఎ) పాకిస్థాన్ బి) చైనా సి) జపాన్ డి) దక్షిణాఫ్రికా

19. ధృవప్రాంత ప్రజల ప్రధాన ఆహారంలో భాగం కానిది. ( )
ఎ) చేపలు బి) మాంసం సి) కూరగాయలు డి) కొవ్వుపదార్థం

20. టండ్రా ప్రాంతానికి సంబంధించి సత్యం కానిది ( )
ఎ) మూడు నెలల పాటు సూర్యుడు అస్సలు అస్తమించడు
బి) సూర్యుడు ఎప్పుడూ నడినెత్తిపైకి రాడు
సి) సూర్యుడు రోజూ ఉదయిస్తాడు, అస్తమిస్తాడు
డి) సూర్యుడు దిగ్మండలం దగ్గరే ఉంటాడు.

21. కింది వాటిలో జాతీయోద్యమంలో భాగమైనది. ( )
1) స్వదేశీ పరిశ్రమలను స్థాపించడం, ప్రోత్సహించడం
2) విదేశీ వస్తువుల బహిష్కరణ, దహనం
3) ఖద్దరు ధరించడం

ఎ) 1 మరియు 2 మాత్రమే బి) 2 మరియు 3 మాత్రమే
సి) 1 మాత్రమే డి) 1, 2 మరియు 3

22. ఈ ఉద్యమాలను కాలక్రమంలో అమర్చండి. ( )
1) సహాయ నిరాకరణోద్యమం 2) శాసనోల్లంఘన ఉద్యమం
3) క్విట్ ఇండియా ఉద్యమం 4) వందేమాతర ఉద్యమం
ఎ) 2-3-4-1 బి) 4-1-2-3 సి) 3-4-2-1 డి) 1-2-3-4

23. భిన్నమైన వారిని గుర్తించండి. ( )
ఎ) లాలా లజపతిరాయ్ బి) బిపిన్ చంద్రపాల్
సి) బాలగంగాధర్ తిలక్ డి) సురేంద్రనాథ్ బెనర్జీ

24.  చిత్రంలోని జాతీయ నాయకుడు ఎవరు ( )

ఎ) సుభాష్ చంద్రబోస్ బి) భగత్‌సింగ్ సి) జె.బి. కృపలానీ డి) బంకించంద్ర చటర్జీ

25. 'సీడెడ్' జిల్లా కానిది ( )
ఎ) అనంతపురం బి) చిత్తూరు సి) కడప డి) కర్నూలు

26. చీరాల - పేరాల ఉద్యమానికి నాయకత్వం వహించినది ( )
ఎ) చిలకమర్తి లక్ష్మీ నరసింహం బి) పర్వతనేని వీరయ్య చౌదరి
సి) గాడిచర్ల హరిసర్వోత్తమరావు డి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య

27. ఎస్కిమోలు లేని ప్రాంతం ( )
ఎ) సైబీరియా బి) అలస్కా సి) ఇండియా డి) కెనడా

28. పటాలలో సముద్రాలు, మహాసముద్రాలను ఏ రంగులో గుర్తిస్తారు. ( )
ఎ) తెలుపు బి) ముదురునీలం సి) ఆకుపచ్చ డి) ముదురు ఊదా

29. పగలు, రాత్రి సమానంగా వుండే రోజులు ( )
ఎ) జూన్ ' 21 బి) డిసెంబర్ ' 22 సి) ఆగష్టు' 15 డి) మార్చి' 21


30. ఈ మధ్యకాలంలో కేంద్రప్రభుత్వం ప్రారంభించిన నూతన పన్నువిధానం ( )
ఎ) విలువ ఆధారితపన్ను బి) ఆదాయపుపన్ను
సి) దిగుమతి పన్ను డి) వస్తువు, సేవల పన్ను

31. సురేష్ ఒక కొత్త ప్రదేశానికి వెళ్ళాడు. తనకు కావలసిన చిరునామాకి సెల్‌ఫోన్‌లోని ఒక యాప్ ద్వారా చేరుకున్నాడు. ఆ యాప్ ఏమై ఉంటుంది. ( )
ఎ) జి మెయిల్ బి) వాట్స్‌యాప్ సి) ఫేస్‌బుక్ డి) గూగుల్ మ్యాప్స్

32. కింది వాటిలో పర్యావరణహితం కానిది ( )
ఎ) సౌర విద్యుత్‌ను వినియోగించడం బి) మొక్కలు నాటి పెంచడం
సి) సేంద్రియ ఎరువులను వాడటం డి) అధికంగా కాగితాలను వినియోగించడం

33. మన జాతీయ నాయకులు 'రాక్షస చట్టంగా విమర్శించిన చట్టం' ( )
ఎ) భారత ప్రభుత్వ చట్టం – 1935 బి) జమిందారీ చట్టం
సి) రౌలట్ చట్టం డి) శాశ్వత శిస్తు నిర్ణయ చట్టం

www.tlm4all.com



www.tlm4all.com